శ్రీ గసదక్షణ శతకము

SL నం 473

13434

SREE

Dinasamrakshana Sathakam

AN ODE TO SREE KRISHNA

BY

MOCHERLA HANUMANTARAO

1000, Copies,

COCANADA.

Scape & Co., Printers, Book Binders &

R. S. Makers etc.

Copy-right. 1919 As. 4

శ్రీ

దీనసంరక్షణశతకము

మోచెర్ల హనుమంతరాయునిచే రచియింపఁబడినది.

మొదటికూర్పు 1000 ప్రతులు

కాకినాడ స్కేప్ అండు కో ముద్రాయంత్రమున ముద్రింపఁబడి

గ్రంథకర్తచేఁ బ్రకటింపఁబడెను.

సర్వస్వామ్యసంకలితము. 1919 4 అణాలు.

I DEDICATE

This Sathakam to my father Mocherla Ramachendra Row Pantulu garu, who lived in this world for a period of Fifty Five years and spent that time with a most excellent character and devotion to God.

Mocherla Hanumanta Rao,

Cocanada.

శ్రీరస్తు.

దీనసంరక్షణశతకము.

శ్రీకిన్ సేవ్యము, మోక్షదాతబలికిన్ శేషాహిపుణ్యాంబు,గం
గాకూలంకషతల్లి, చంద్రధర ముఖ్యఖ్యాత బృందారక
ప్రాకారం బగు నీపదాంబుజము దేవా! నీకృపావాప్తిచే
నా కత్యంతశరణ్య మయ్యెడిని గృష్ణా! దీనసంరక్షణా॥

శా॥ ఓవిశ్వాత్మక! యోగిహృదయ! నాయుల్లంబు భ
క్త్యంకురం। బావిఖ్యాతముగాంచి యెప్పటికి నెండియుండు
టన్ భీతిచే। నావేగంబును బొందుచుండెఁ బరమాత్మా!
చిల్కవే కొంత పై। పైపైఁ ధారలుగ నీకృపామృతముఁ గృష్ణా!

మ॥ మొదలు న్మాల మెఱుంగకుండఁగనె సమ్మోదంబుతోఁ
దండ్రి! నా। పదునై దేండ్లపుడే కవిత్వమును జెప్పన్ జాలి
తిన్ నీదయన్। మది నాయల్లిన చిన్నిపద్యముల సంభావిం
పవే మ్రొక్కెదన్।సదయా! దుర్జయ!సాధులోకహిత!కృష్ణా!

శా॥ పాండిత్యంబొ! హాళిక్కొ! మేటికవితాప్రాగల్భ్యమో!శూ
న్యమిా। రెండున్ లేనివి నామపద్యములు తండ్రీ! స్తోత్రప

ర్వంబు గా । కుందుర్ నీ వెటు లాదరించెదవొ యాయుష్మం
తముల్గాఁగ బ్ర । హ్మాండప్రాభవ! నీదె భార మిఁక గృష్ణా!

శా॥ ఆశాపాశముఁ బాయలేము, సురలోకాధీశుఁ బద్మాక్షు,
నిర్ । లేశంబున్ మదిఁ గొల్వలేము, విడఁగా లేమింక సం
సారపుఁ । బాశంబు ల్మెలిజుట్టి యుండుటను దేవా! యట్టి
మాపాపముల్ । నాశంబుం బొనరించి మోక్ష మిడు కృష్ణా!

మ॥ తనువుల్ చూడఁగ నస్థిరంబు లనియున్ దారాత్మజాతుల్
తుదిన్ । దన వెంటన్ జనుదేర రంబెఱిఁగియున్ దంభప్రపం
చంబునన్ జననంబందుటఁ జేసి దుర్మరణవాంఛాదుర్భ్రమా
వేశసం । జనితానందముఁ గాంచు మానవుఁడు కృష్ణా!

మ॥ కలి, సన్న్యాసుల గౌరవించు టరుదై కన్పట్టెడున్ గాన ని
శ్చలబుద్ధిన్ దప మాచరించి నిగమ జ్ఞానంబు నార్జించి, పా
పలతామూలముఁ ద్రెంచి యాజనకభూపాలుల్ బలెన్
మోక్షకా । శలిమై యొప్పునరుండు స్వస్థుఁడగు గృష్ణా! 7

మ॥ భగవంతుండవు నీవ, నీకరుణచే వర్ధిల్లు సర్వార్థముల్
నిగమాంతంబులు నీవ, యవ్యయుఁడవై నిత్యుండవై సర్వ
దా । జగముల్ ప్రోచెడి పూరుషోత్తముఁడ వీశా! నీవనాకున్
దలం । బగునే నిన్ను నుతింప నిట్టిఁడని కృష్ణా! 8

శా॥ అక్షీణప్రతిపక్షకంఠదళన వ్యాపారపారీణతా
దక్షా! పక్షికులేంద్రవాహన! జగద్రక్షాతికీర్తిప్రభా!
రక్షోనాయకగర్వభంజన! మురారాతీ! ప్రఫుల్లారవిం
దాక్షా! నన్ గృపఁజూడు మ్రొక్కెదను కృష్ణా! 9

శా॥ ఆరాధ్యుండవటంచెఁగాని నిను దేవా! మాధవా! గోపికా
గారంబుల్ చొరఁజొచ్చి వెన్నఁ గొను దొంగా! యంటినో,
క్రీడికిన్ । సారథ్యంబొనరించు టెంతయును నీచంబంటినో!
కోపమా। శౌరి! యార్తశరణ్యా ప్రోవఁగదె కృష్ణా! 10

మ॥ కురుభూపాలురసం బాండుపుత్త్రులును నీకుంగూర్చువారైన
నె। వ్వారు సత్యవ్రతు లట్టివారికడనే వర్తిల్లుఁ గృష్ణుండు స
త్యరతుండంచును వెల్లడించి జగదీశా! దానిలోకంబు కుదా
హరణంబుల్ గొనునట్లు చేసితివి కృష్ణా! 11

శా॥ లీలామానుషవిగ్రహుండవయి దుర్లీలాపరుల్ దుష్కృ
తుల్ । పాలింపంగని వారిచేతల నడంపన్ భూస్థలిన్ బెక్కు
చం। దాలం బొందితి తండ్రి! నాశిరముమీఁదన్ స్వాశ్రిత
వ్రాత। త్రైలంబంబు భవత్కరంబిడుము కృష్ణా! 12

మ॥ తనపజ్ఞాధికసంపదున్నతులచేతన్ బంధుల న్మిత్త్రులన్
దనరం జేయక యెల్లకాలమును స్వార్థంబందు వర్తిల్లినన్
మనుజుండాతనిసర్వముల్ వనములోనన్ గాయుపెన్వెన్నె
లై। చను వ్యర్థంబుగఁ బాపహేతు వయి కృష్ణా! 13

శా॥ ఆపద్బాంధవ! సర్వభూతహిత! న్యాయాచార! సర్వేశ!
కీ। డాపాదిల్లెడివేళఁ జెంగటకు రారావంతయుం బాంధవుల్
నీపాదాశ్రయు లైనవారిఁ గరుణన్ జేపట్టి రక్షింతు, వే
యాపత్తుల్ దరిఁజేరనీయకయ కృష్ణా! 14

శా॥ ఆసాందీపునియొద్ద నీవును సుచేలాఖ్యుండుఁగూడన్ గళా
భ్యాసంబుం బొనరించినారలఁట కాదా! సద్గురూత్తంసునిన్

వాసింగన్నమహాత్ము నేమఱితిరే ప్రాగల్భ్య మూహించి,
యా । యాసం బొందఁగ మీర లజ్జులఁటె! కృష్ణా! 15

మ॥ అవలీలన్ వలకేల నెత్తితఁట కాదా! తండ్రి! గోవర్ధనా
ద్రివరంబక్కట! చిన్ని ప్రాయమున నీ వేగ్రిఖల్ కడున్ మెచ్చె
నో। భువనంబుల్గోని బంతులట్టులనయంబున్ గ్రీడగావించు నీ
కవనీభృద్వర మెత్తు టెంతపని కృష్ణా! దీనసంరక్షణా! 16

శా॥ కన్నుల్ కాయలుకాచె నిన్నుఁగన నాకాంక్షించుచున్నాఁ
డనో। యన్నా! యెన్నఁడు నిన్నుఁజూచి పరిపూర్ణానందవా
రాశిని। ష్పన్నస్వచ్ఛసుధారసంబుఁ దమినాస్వాదింతు నీ
పాపసం। ఛన్నంబైన మనుష్యజన్మమునఁ గృష్ణా! 17

శా॥ అన్నా! దీనులఁ గాచువాఁడవనుమాటన్వర్థముం జేయుమా
పన్నన్ నన్గరుణింపరావె! యవిమున్ బాంచాలిప్రార్థింపఁగా
నన్నారీమణి కిచ్చినాఁడవు వరంబాహా! స్వభక్తావనుం
డన్నన్ నీవెకదా! మహాపురుష! కృష్ణా!॥ 18

మ॥ కలికాలంబిది యర్వదేండ్లుబ్రదుకంగాఁగల్గుటే గొప్ప ప్రా
ణులకున్ గేశవ! దేహమున్నపుడె నిన్నున్ గొల్చి సంసారమన్
జలరాశిన్ దరియించి ముక్తివనితా సామ్రాజ్యముం గాంచు
నూ। హాలుజన్మింప విదేమిపాపమొకొ కృష్ణా!॥ 19

మ॥ సరసీజాప్తుఁడు పశ్చిమాద్రికరుగన్ జంద్రుండెటుల్వచ్చు నా
సరణిన్ మానవజీవయాత్రనడచున్ సౌఖ్యంబులున్ దుఃఖ
ముల్। వరుసన్ వచ్చెదు నీమహత్త్వమున దేవా! యొక్కటే
రీతిగా। జరుగన్ నేర్చునె? కాలమెల్లపుడుఁ గృష్ణా!॥ 20

మ॥ నినుభీష్మాదికురుప్రవీరు లభినందింపన్ గురుండంచుఁ బో
లని కౌరవ్యులు కొంతమంది తులువల్ మన్నింపమిం జేసి నీ
ఘనబాహాబలలోకరక్షణ సుదక్షత్వంబు నీకీర్తిన్ స
జ్జనమాన్యత్వముఁబోనె సుంతయినఁ గృష్ణా ! ॥ 21

మ॥ భవదోషాప్యాయరూపకర్మగుణ సంభ్రాంత్యాదిశూన్యుం
డవై । భువనంబుల్ సృజియించి పెంచి విలయంబుం జేయు
నిర్వాణభ। తన్వు నాద్యుండవు సప్రమేయుఁడవు కాదా! నీవు
మాలోచనో। త్సవసంధాయక! నీకు మ్రొక్కులివె కృష్ణా!॥

మ॥ తనకున్ బేరుప్రతిష్ఠవచ్చునని విత్తంబెంత వెచ్చించినన్
ధనమేపోవునుగాని దానఁబరమార్థంబున్న దే? సత్క్రియా
వినియోగంబుగఁ ద్వత్పదార్పణమతిన్ విత్తంబు వెచ్చించు నే
యనఘుండొందఁడు నీదుసన్నిధిని గృష్ణా ! ॥ 23

శా॥ తాతల్, భ్రాతలు, తత్సుతుల్, గురులు, యుద్ధంబెట్లుగావిం
తు నా। చేతన్ గాదిది కేశవా! యని సునాసీరాత్మజుం డాడి
నన్ ।గీతల్ వానికి బోధచేసి యనురక్తిం బాపి సంగ్రామ వి
ఖ్యాతున్ జేయవె! భూభరం బడఁపఁ గృష్ణా! ॥ 24

మ॥ వనటన్ ముగ్గుచుఁ దేలుచుండు నను నిర్వ్యాజానురాగంబు
నన్ । గనుచున్ శాశ్వతసత్యకీర్తి ! బుధలోకశ్లాఘనీయా
త్మ! నా। మనమున్ మిక్కిలినిష్కళంకముగ సన్మార్గైకలగ్నం
బుగా । ననయం బుండ ననుగ్రహింపఁగదె కృష్ణా! 25

మ॥ అరవిందాసనవాసవాదిసురలత్యంతంబు సద్భక్తితోఁ
గరముల్ మోడ్చెదరంటనీకుఁ ద్రిజగత్కళ్యాణసంధాయికిన్

వరముల్వారికి నీవొసంగుదఁటదేవా! మానవుల్నేయు సం
స్మరణామల్ రుచి యోనెు కావొగద కృష్ణా! 26

మ॥ కసితీఱంగను లోకకంటకులదుర్గర్వంబుచేఁ గుల్కు రుక్మ
పులక్ ముక్కలుసేయుకరములఁ బ్రిజ్ఞంగాంచుటంజేసి కై
వస మయ్యెంజుమి నీకొకింత దనుజత్వంబట్లు కాదేని రా
క్షసవృత్తిం గొను శేమి రుక్మిణిని ! కృష్ణా! 27

శా॥ కోపంబా యదునందనా! మఱచె నర్ గొల్వం డితండంచు
నీ। కోపోద్రేకము నే సహింపఁగలనా? కొండంతకృష్ణుండను
నా।పాపైపైయుండెనటన్న పల్కుపుడు వ్యర్థంబెట్లు గావింతువ
న్నా! పాలింపవె నీకు మ్రొక్కెదను గృష్ణా! 28

మ॥ అనృతంబాడనివాఁ డనాథజనదీనాలాపము ల్విన్నమా
త్రిన కళ్యాణమొసంగునాతఁడుమహాంతర్వాణినాఁ బేరుగాం
చినవాఁడేయతిదుష్కృతు ల్సలుపఁజేసే తర్కవిలోకించి మే
లని యగ్గించెడు వారి నేమనుదుఁ గృష్ణా! 29

మ॥ ఉపకారంబొనరించెఁ బెక్కురకు నుద్యోగంబు లిప్పించెని
ష్కపటాత్ముండితఁ డంచు వేఁడికొనఁబోఁగాఁ జెంత నుద్యో
గులై। యుపచార మ్మొనరించువారు నుడులేవో చెప్పికీడెం
తు రా । వ్యపదేశమ్మున్ దొలంచి కావఁగదె కృష్ణా! 30

మ॥ తనకైశ్వర్యము లేకపోయెనని చింతం జెందఁగా నేల?దై। వ
నియోగం బెటులుండు నాగతినిబాప్తుంబొనుదొల్లింటిబా
మునఁదాఁజేసిన పుణ్యపాపనిచయంబుంబట్టి యీజన్మమం
దనురూపంబుగ సర్వమున్ గలుగుఁ గృష్ణా! 31

శా॥ పిల్లల్ మూర్ఖతచేత మైమఱచి దుర్విద్యాపరిభావంబునం
గొల్లం డెక్కడ దేవుఁ డెక్క డని యెగ్గుల్పల్కి దూషించువా ।
రెల్లంబూర్వకృతాపరాధములకై యెంతే విచారించి యు ।
ష్మల్లీల ల్గొనియాడి పాడుదురు కృష్ణా! 32

మ॥ అనఘా! పాండవదూతవై చనిననాఁడా కౌరవేంద్రుండు మ
న్ననగావింపఁడొ, శత్రుపక్ష మని లోనన్నీకనిష్టంబొ । శూ
ద్రునియింటన్ సరివారల న్విడిచి విందుంగొంటి, భక్తప్రి
యుం । డనుమాటన్ వెలిపుచ్చఁ గోరియొకొ కృష్ణా! 33

మ॥ గురునిందల్ పచరింపకుండ, ననృతోక్తు ల్పల్కకుండంగ,
దుష్కరపాపంబొడిఁగట్టకుండ, ఖలసాంగత్యంబు లేకుండ,
నో । పరమాత్మా! కరుణింపవేనను భవత్పాదాంబుజాతద్వ
యీ । స్మరణాసక్తుని జేసి యెల్లపుడుఁ కృష్ణా! 34

మ॥ ధనమార్జించునుగాక, చేతికొలఁదిన్ దానంబుఁగావించుఁ
గా । కనుఁగుంబంధుగులన్ సమాదరము సేయంజాలుఁగా
కెప్పుడున్ । నిను శ్రీకృష్ణ! హరీ! ముకుంద యని ధ్యానిం
పన్ బ్రయత్నింపఁడే।యనయుండాతఁడు రౌరవంబుఁగనుగ్రు!

శా॥ గోపీగోపకుమారసంతతులు నీకుం గూర్చుభక్త్యాళిగా
గోపాలప్రథితార్థ మంచితముగా గోత్రామరేంద్రత్వమున్
బాపధ్వాంతవిభాకరప్రతిభయున్ వర్ధిల్ల నిర్ఘాతఘో
రాపాయప్రథ నేలుచుండుదువు కృష్ణా! 36

మ॥ శ్రితలోకామరభూజ! భూజననుత శ్రీమానినీవల్లభా!
గతి నీవేయని మ్రొక్కి వేఁడెద నన్ను గాపాడుమా స

త్కృపన్ । నతభక్తావన! లోకపావన! మహేంద్రప్రాభవ
శ్రీకరా! । చతురాస్యప్రణుతాంఘ్రిపంకరుహా! కృష్ణా! 37

శా॥ లోకేశుల్ భయ మొందుచున్ బఱవఁగా లోకస్థులున్
జాలఁ జీ । కాకుం జెందఁగలంచు రావణుని దోర్గర్వం బడం
పంగ ల । క్ష్మీకాంతామణిఁ గూడి భూతలమునన్ శ్రీరామ
చంద్రాఖ్యుడి । వ్యాకారత్వము నొందు నిన్గొలుతుఁ కృష్ణా!

శా॥ కాలం బంతయు మాఱె, మోసములు లోకం బందు రే
కెత్తె వే । దాలం గౌరవ మేగె, శాస్త్రములు వ్యర్థంబుల్,
పురాణాశ ముం । దే లే దీదురవస్థఁ బాపి కరుణా దృష్టిన్ వి
లోకింపు మా । చాలుంబో పదివేలు మా కివియె కృష్ణా! 39

మ॥ పరమాత్ముండు జయస్వరూపుఁడు జగద్వంద్యుండు, భక్తిన్
నిరం । తరమున్ గొల్చుచునుండువారలకు మందారంబు నా
నిన్ను దు । ర్భరపాపాత్ముఁ డదృష్టహీనుఁడుఁ బశుప్రాయుం
డునుందకౖ సం । స్మరణాందృప్తిమొనర్ప రే నరులు! కృష్ణా!॥

మ॥ అనురాగంబులలోన దంపతుల యన్యోన్యానురాగంబు స
జ్జనమాన్యం బతిగాఢమంచు జగముల్ శ్లాఘించు, నట్లైవ్ర
జాం । గనలల్ నీపదభక్తురాండ్రు సఖులంగా నాత్మఁ బాటించి
రై । కృనిరూఢిన్ శ్రితలోక మేలితివి కృష్ణా! 41

శా॥ భక్తిన్ వేలకువేలు నీకుఁబ్రియులై ప్రాణేశుగా నెంచి యా
సక్తిన్ నీపదపంకజామృతరసాస్వాదంబుఁ గావించుచున్
వ్యక్తక్రీడల నాత్మల న్మఱచి నీయందున్ జిదానందలై
త్యక్తాపాయలుగా మెలంగుదురు కృష్ణా! 42

మ॥ చిరకాలాశ్రితులైన సత్పురుషులన్ జేపట్టి రక్షించుటల్
గురునిందాదురితానుషంగకుమతి క్రూరాత్ములంజంపుటల్
పరిపాటుల్ జగదేకరక్షకుఁడవై పాలించు నీకట్టి స
చ్చరితు ల్గొల్చెద నాశ్రితుండనయి కృష్ణా! 43

మ॥ అమృతంబో విషమో యెఱుంగఁబరమాత్మా!నాఁటినీమో
హినీ। ప్రమదావేషము నాకుఁగట్టెదుటఁ గన్పట్టున్ మహా
భక్తిసం। భ్రమముంగొల్చుచు నేఁడు చిత్తపదసామ్రాజ్యం
బునన్ బూజ్యమై।యమరేంద్రార్చితపాద!ధన్యుడనుకృష్ణా!

మ॥ శిరమందున్ నిడుకుచ్చుపాగయుఁ గడున్ జిత్రింపు గుర్వింద
పేర్లుఱుతన్ మోవిని వేణువున్ భుజమునందన్నింపుఁబెన్మా
టయున్।గరమందున్ మురుగల్గుఘుల్లురనుచున్ గజ్జెల్ పదా
లందుసుం। దరమై యొప్పఁగ నాలఁగాచితఁట కృష్ణా! 45

శా॥ కాళీయాహిఫణాఫణిచ్ఛటల లోకస్తుత్యపాదాబ్జముల్
కేళీలోలనటత్ప్రకాశమహిమన్ గ్రీడింప,నిన్గాంచుచున్
నాళీకాస్యలు గోపసుందరులు సానందాత్మలై రెన్నఁడా
నాళీకాక్షుని గంటఁజూతు నినుఁ గృష్ణా! 46

మ॥ కవితన్ జెప్పఁగ నేర్చినందులకు నీకళ్యాణచారిత్రముల్
శ్రవణానందముగా రచించుటయునిచ్చల్నీ పదాంభోజముల్
దివిజుల్మెచ్చ నుతించుచుండుటయు ధాత్రింబుట్టు విజ్ఞానిమా
నవలోకంబున కర్హకృత్యములు కృష్ణా! 47

మ॥ పశువుల్మేఁతలు మానుచున్ బరవశత్వంబొందనానందహృ।
ద్వశతన్ సర్పకులంబు భోగములు పైపై కెత్తియాడంగ స।

ర్వాశరణ్యుండవు నీవు దేవ! మురళీరావంబునన్ జీవులన్ ।
స్వాశరీరంబులు మర్వఁ జేసితివి కృష్ణా! దీనసంరక్షణా!॥ 48

మ॥ ధరపైఁ బుట్టినవాఁడు కిట్టుట యథార్థంబంచు. భాగ్యంబు ల।
స్థిరమంచున్ సుతులున్ ఋణస్థులనియున్ సీమంతినుల్ ఘో
రసం।సరణాంభోధులటం చెఱింగియును మోక్షప్రాప్తికై నీ
దుసం।స్మరణంబున్ బొనరింప మజ్ఞతను కృష్ణా! 49

శా॥ నీయందున్మదినిల్పి నిశ్చలత ధ్యానింపన్ సమర్థుండఁగా।
నీయజ్ఞానపుజన్మ మెందుకొఱకై యెత్తించితో లబ్ధిలే।
దాయెన్ సుంతయుఁ, దప్పునీదగుట దేవా! తెమ్మికన్ ముక్తికిన్
సాయంబయ్యెడి భక్తిసాధనముఁ గృష్ణా! 50

మ॥ వినుచున్నాఁడను నీకథల్ జగతిలో నేభంగులన్ జెప్పఁగా।
ననఘా! నీ వెట నుందువో మఱియు నీయాకార మెట్లుండునో।
యనుచున్ లోనఁదలంతు నిన్ దెలియలేక జ్ఞానినై జ్ఞానలో।
చనమున్ నాకు ననుగ్రహింపఁగదె కృష్ణా! 51

మ॥ అనఘా! దీనులఁ గాచినాఁడ వని దీనాలాపము ల్విన్నమా।
త్రినఁ దో తెంచి యనుగ్రహింతువని పెద్దల్ చెప్ప నాలించిభ।
క్తి నిరూఢంబగు నాత్మ నిన్నిలుచు శక్తిన్ వేప్రసాదింపవే।
యనుచున్ బ్రార్థనచేయుచుంటి నినుఁ గృష్ణా! 52

మ॥ అనయంబుల్ జగమంతటన్ గలసె సత్యాసక్తియా! నాశ
మా।యెను శౌర్యంబు ప్రధానమయ్యె, ధనమం దెంతేని దు
ర్వృత్తి హె।చ్చె నధర్మంబు ప్రజాభిరంజనముగాం చెన్ సత్య
మార్గంబు మా।కనఘా! యేగతి నింక లభ్యమగుఁ గృష్ణా! 53

శా॥ ఆకుల్కాయలుఁబండ్లు మెక్కుచునరణ్యస్థానముల్చేరియుం।
దేకస్వాంతముతోడ నిన్నెలిచి మౌనీంద్రుల్భవత్ప్రేమ న।
స్తోకంబైన సుఖంబులొంది రన వింటిన్ దేవ! నిన్నెల్ల నే।
కాకారం బగు భక్తి నాకిడుము కృష్ణా! 54

శా॥ జాలింబొందక మేనమామ యని హింసం జేసితా కంసునిన్।
బాలీయం జనుదెంచినట్టి పడఁతిన్ బాపంబు స్త్రీనాశ ప్రా।
ణాళిం బాపితి నిన్ను నేమనుదు దైత్యారాతి దుర్మార్గ శి।
క్షాలోలుండ వుపేక్ష సేయుదఁటె కృష్ణా! 55

మ॥ కలుద్రాగె న్మహాసియుఁ దొక్కఁడని త్రాగం జూతురే బుద్ధి
మం।తులుకూడన్ బొనరించి రే నటులు నింద్యాగ్రారె? సత్కీ
ర్తికా। ములకున్ మంచి గ్రహించి చెడ్డ విడుచేపో బుద్ధి దు
ష్కార్యముల్ । సలుపన్ రాదెవ రెట్లుచేసినను కృష్ణా! 56

శా॥ సారంబింతయు లేని ఘోరతరసంసారంబు వర్జించి కాం।
తారాంతంబుల కేగి సన్న్యాసులు భద్రప్రాప్తికై నీర మా।
హారంబు న్వాలిగాఁగఁ గొల్చెదరు దేవాధీశవిద్వేషిగ।
ర్వారంభాంతకు నిందిరేశు నినుఁ గృష్ణా! దీనసంరక్షణా! ॥

మ॥ అనఘా! పాండవధార్తరాష్ట్రులకు సంధ్యాలాపముల్సల్పు
చో। ననుమోదింపక నిన్నుఁ గట్టుకొనకై యత్నింపదుర్యో
ధనా। ద్యనయుల్ వారికి విశ్వరూపమును దేవా! చూపినన్
నీసుద। ర్శనలాంభంబు నెఱుఁగ లేరయిరి కృష్ణా! 58

శా॥ నీపాదాశ్రయుఁ జేయుమా! నను సదా నీనామసంకీర్తన।
వ్యాపారం బొనరింపుమా! యితరసంభ్రాంతుల్వీడంజేయు

మా। పాపంబు ల్వొలిద్రోయుమా యిడుమలన్ వారింపుమా
శిష్టవాం। ఛాపూర్తిన్ దయచేయుమా! కరుణఁగృష్ణా! 59

మ॥ సరసంబై యనవద్యమై మృదులమై శబ్దార్థవై చిత్ర్యసం।
భరితంబై తనరార నెక్కకవి కావ్యంబు న్విర్మించి యీ।
శ్వరు నల్పజ్ఞుని జేసినన్ గవికి వాంఛాపూర్తిఁ గావించి కా।
వ్యరసం బానఁగ నేర్చునే యతఁడు కృష్ణా! 60

మ॥ కవితాగౌరవ మంతరించెఁ గుకవుల్ కాల్వేటుటం జేసి, భూ।
మివరాస్థానములందు సత్కవులకున్ మెండయ్యె నుద్వాస
నం। బవురా! యీకలియందు ధర్మమును సత్యాసత్య విజ్ఞా
నమున్। జవిచూడన్ గనరాదు పక్షపాతిఁ గృష్ణా! 61

మ॥ జపహోమాదితపఃక్రియార్హ నిరతస్వాధ్యాయులౌ బ్రాహ్మ
ణుల్। త్రిపలే కన్నియు మానుచుండి రిఁక శూద్రశ్రేష్ఠులు
న్వైశ్యులున్। జపసంధ్యాదులు సేయఁగాఁదొడఁగి రీశా!
యగ్రజన్మంబువా। రపరాథంబు లెఱుఁగ రేమిటికిఁగృష్ణా!॥

మ॥ ధరపై మానవుఁడై జనించుట యసాధ్యంబందు నీపాదపం।
కరుహానందమయత్వ మొందు టరుదై కన్పట్టు,నిత్యంబు నె।
వ్వరు నిన్నెల్తురు వారి కెన్నఁడయినన్ వాటిల్లునే యాపద
ల్। శరణార్థిన్ ననుఁ బ్రోవుమా కృపను గృష్ణా! 63

శా॥ దూరస్థంబగు కొండ నెట్లు నునుపై తోఁచున్ గనన్ గం
టి కా।తీరై కన్పడు ముక్తిదూర మయి యార్తిం గూర్చుదు
ర్మార్గముల్। కారుణ్యాత్మక! యట్టిమోసఁదగులంగా నీకరక్షిం
పుసం। సారాంభోధిఁ దరింపఁ జేసి ననుఁ గృష్ణా! 64

మ॥ అనఘా! నిన్గొలువంగ మానితిని మూఢాత్ముండనై దీని కే।
మని నీ వెంచెదవో యటంచు మది ధైర్యం బేది భీతిల్లుచుం।
టిని రక్షింపుము నీపదాంబుజములన్ సేవింపఁగాఁ జేయు
మా। నను విజ్ఞుం బలెఁ జేసి మ్రొక్కెదను కృష్ణా! 65

మ॥ అవివేకంబునఁ బిల్లదంబులను నిన్నందాడు నేనాడి నిన్న
వమానింపఁ దలంచినాఁడ నెదఁ గట్టా! మందభాగ్యుండనై।
యవిచిత్తంబునఁ బెట్టికోవలదు సుమ్మా తండ్రి! ప్రార్థింతునా।
యవివేకంబు తొలంగ జ్ఞాన మిడు కృష్ణా! 66

శా॥ దేవా! నీకృప కల్గెనేనిఁ గొంతల్ తీరున్ భవద్భక్తులకా।
గావం జూచెదుగాని వారల నుపేక్షన్ జేయవానంతయున్।
నీవాత్సల్యము నింతదాంత దని వర్ణింపం దరంబౌనె? నా।
నావిశ్వాత్మక! సాధులోకహిత! కృష్ణా! 67

మ॥ సిరియున్ సంపద కల్గునప్పుడు నినున్ సేవింపఁగాఁ గోరరా।
సిరి రవ్వంతయుఁ బోవ బందుగులు ఛీ!-ఛీ! యంచుఁ బోనాడ
నో। హరి! సర్వేశ్వర! వాసుదేవ! పరమాత్మా యంచుఁ బ్రా
ర్థింతు రీ। నరజన్మంబవివేక పూరితము కృష్ణా! 68

మ॥ అనఘుం డీతఁడు సత్కవిత్వవిదుఁడంచల్లల్లనం జేరి యా।
తనిశుశ్రూషఁ బ్రసన్నుఁ జేసికొని విద్యం గొంతయార్జించియం
తనెగర్వించి గురూత్తము న్మఱచినిందావాక్యముల్పల్కెడు
ర్జను లేదుర్గతిఁ గాంతురో తుదకుఁ గృష్ణా! 69

మ॥ నిరతం బాపదలొందు దీనులమమున్ నిర్హేతుకప్రేమచేఁ।
బరిరక్షింపక యున్న నో సుకృతి! యెవ్వారింక మాకిక్కా? నీ।

వరయఁగంటికి ఱెప్పకై వడిని సౌఖ్యంబొందుచున్నారమో।
చ్చరికన్ నీదయ యున్నఁ జాలునని కృష్ణా ! 70

మ॥ వెలి,లోనన్ సకలప్రదేశముల నీవే కావె? సర్వేశ! నిన్।
జులుకం జూచుచు దేవుఁ డెట్లగును గృష్ణుండంచు మూఢా
త్మకుల్। తెలియం జాలక నిందచేయుదురు నీదివ్యప్రభావం
బు జ్ఞానలవం బుండిన వాఁడెఱుంగుఁగద కృష్ణా! 71

మ॥ స్వమతోద్ధార మదట్టుఁబుండ నితరాచారాదుల న్మెచ్చుచ
న్। బ్రమదం బొందుచు నింతవారమని దుష్పాండిత్యముం
జూపినా। శముగావించుచు నున్నవారు స్వకులాచారాదిధ
ర్మంబులన్। జముఁడెట్లట్టిజనంబుల న్విడుచుఁగృష్ణా ! 72

శా॥ ద్రవ్యోపేతుఁడ నేనటం చధికగర్వస్ఫూర్తి భాషించు సా।
ధువ్యాపారవిహీనుఁ డౌకుమతి యెందుంగాంచునే సద్గతుల్
దివ్యంబైకరుణామయం బగుచు ముక్తిప్రాభవంబిచ్చు నీ।
యవ్యాజాత్మ నెఱుంగువానిగతిఁ గృష్ణా ! 73

మ॥ ధన మొక్కించుక చేతనున్న నకటా! దౌష్ట్యంబున న్వర్తి
లున్। మన మొక్కప్పుడు దైవచింతనలకున్ మార్గంబు నీ
కుండు, నెక్కును గర్వంబు శిరోగ్రసీమకు దయాంకూ
రంబు నాశంబగున్। జనుఁడేరీతినిముక్తసంగుఁడగుఁ గృష్ణా!

మ॥ చిరకాలాశ్రితుఁడన్ దయాజలధి! రక్షింపన్ సమస్తంబు
నీ। భర మంచున్ నను నొప్పఁజెప్పికొని నిన్ బ్రార్థించితిన్
గాని, యీ। శ్వర ! నీదివ్యకృపాకటాక్షములనాపై నింపవే
లా? భవ। చ్ఛరణంబుల్గొలువన్ ఫలం బిదియె! కృష్ణా! 75

శా॥ మమ్మున్ దండ్రివిధంబునన్ మిగుల సంభావించుచున్ స
ర్వసౌ। ఖ్యమ్ముల్ మాకొనఁగూర్చి తల్లివలె నాహారాదు
లందిచ్చుచున్। సమ్మోదంబు నొసంగుచున్ మదికినుత్సాహం
బుఁ గల్పించిని। త్యమ్మున్ బ్రేముడిఁ బ్రోచుచుందుదువు కృ!
మ॥ జను లీలోకములోన జీవితము లశ్రాంతంబు భద్రంబుగాఁ।
గన నానంచు సమస్తసౌఖ్యములొగిన్ గల్పించిదీనాశ్రితా।
ళిని గారుణ్య మొసంగుచూపులను మేల్మిన్ గాచుచున్నట్టి ని।
న్ననమం దెన్నని మూఢుఁడుం గలఁడె? కృష్ణా! 77
మ॥ అపురూపంబుగఁ దండ్రి ముద్దొమరుండాఁడా నేదైన ని।
ష్కపటాత్ముండయి తెచ్చి యిచ్చుకరణిన్ జ్ఞానోదయం
బిచ్చి మా। రెపుడున్ దీనిని బాయ కుండుఁడని మా కెన్నో
నుడుల్ చెప్ప, నె।య్యపు వేడ్కన్ గన లేము నీమనసుఁ గృ!
మ॥ ఎన రెట్లాడినఁ గోపమూనవు దయా హీనుండవుంగావు
మా। నవులున్ మున్నగు ప్రాణికోటులు సమానం బేక దా
నీకు, నో।భువనాబ్జమిత్ర జలోక బాంధవ! కృపాంభోరాశి! దీనా
వనా! । యవనీభారనివారణప్రభవ! కృష్ణా! 79
శా॥ కారుణ్యాత్మక! నిర్వికార! సగుణా! జ్ఞానాంకుర మ్మొక్క
టిం। పారన్ నాహృదయస్థలంబునను నత్యాసక్తిమైనాటిపెం
పై రాజిల్లఁగ నీకృపాంబువులచే నద్దానినిం దన్ని, వి। స్తారా
నందఫలం బొసంగితివి కృష్ణా! 80
శా॥ దేవా! తేపును మాపుఁ బ్రేమమున నర్థివ్రాతము న్గాచు
చున్। సేవాసక్తనిజాశ్రితావనగుణ శ్రీకుండ వౌనీవు మా

భావంబుల్ భవదీయపత్త్రమలసే వాలగ్నము ల్గాఁగఁబ్రా
జ్ఞావాత్సల్యము లొప్పఁ జేయఁగదె కృష్ణా! 81

శా॥ పూవు ల్పూచెడు మొక్క నేవిధమునన్ మున్ముందుగా
మొగ్గలే। యావిర్భూతములై యనంతరముపుష్పాకారముం
దాల్చు నట్లో విశ్వాత్మక! మూఢభక్తి హృదయవ్యూహాం
బునం బుట్టి పెం। పైవర్ధిల్లి వికాస మొందెడిని గృష్ణా! 82

మ॥ మొదటన్ గష్టము లొందు వేళలఁ గరంబు న్నిన్ను దూ
షింతు మా। పదల న్మాకిటు తెచ్చిపెట్టి తని దుర్భాగ్యంబు
నన్ జేసి, ముం। దెదియో మేలొనఁగూర్తు వం చెఱుఁగకింతే
నో జగద్రక్షకా!। యది మా వెఱ్ఱితనంబు కావఁగదె కృష్ణా!

మ॥ ధరణిన్ మొల్చుచునుండు పచ్చికలవిత్త్రింబూనికోయంగ
నా। మఱునాఁడే మొలకెత్తుచందమున నీమాహాత్మ్యమే మో
కదా। వరదా! యార్తశరణ్యా! పాపకృతులన్ బాపన్ దలం
పన్ నిరం। తరమున్ బుట్టెడుఁ దొంటికృత్యములె కృష్ణా! 84

మ॥ పరమాత్మా! యెటువంటి కష్టములు సంప్రాపించి బాధించి
నన్। గరమానందమయంబు నిర్మలతర ఖ్యాతంబు నౌ నీప
దాం। బురుహధ్యానము మానకుండుటకు సంపూర్ణానుకంపా
మతిన్। వర మీయంగదె మ్రొక్కి వేఁడెదను గృష్ణా! 85

శా॥ కారుణ్యాత్ముఁడు సత్యసంధుఁడును, లోకశ్రేష్ఠుఁడున్ సుం
దరా। కారుం డైన నరుండు నీస్మరణమున్ గావింపమిం జేసి
మం। దారం బేగతి లోకపూజ్యమయినన్ సౌరభ్యముం
జెందదో। యారీతిన్ గడు వ్యర్థజన్ముఁడగుఁ గృష్ణా! 86

మ॥ అనఘా! నా కుపకారు లైన జనులా వంతైనఁ గష్టంబులన్ ।
గనిసంతాపముఁ బొందకుండెడుగతిన్ గాపాడుమా! వారు
సే।సినమేలు న్మఱపొందకుండఁగను నాచిత్తంబు విశ్వాసభా।
జనమౌ నట్లొనరింపుమా కరుణఁ గృష్ణా ! 87

మ॥ అపకారమ్ములు నాకొనర్చిన మహావ్యగ్రాత్ముల న్గోపినై ।
కపటోపాయముఁ బన్ని యాపదలలోఁ గం జేయ నూహింతు
నా। యపకారంబుల కెల్లఁ జేతనగు నట్లాత్మోపకారంబులన్।
ద్రపఁ గల్గింపఁగఁ జేయు వారలకుఁ గృష్ణా! 88

మ॥ అకటా! యెంతటి వెఱ్ఱివాఁడనొకొ! యీశా! శాశ్వతంబై
శుభ। ప్రకరానందదమైన నీవిమలపత్పంకేజయుగ్మంబుఁ గొ
ల్వక, పాపావహలోకకార్యములలో వర్తించుచున్నాఁడనో।
సకలాపాయభుజంగతార్క్ష్యమణి! కృష్ణా ! 89

మ॥ బరువై కన్పడు నాత్మరక్షణ మొసర్పన్ నేఁటికాలంబునన్
గఱవు ల్మెండగుచుండె నేవిధమునన్ గాలంబు మర్యాదగా।
జరుగన్నేర్చును నేనెఱుంగ నఖిలేశా! నీదె భారంబిఁకన్।
శరణార్థిన్ నను నెట్టు లేలెదవు కృష్ణా! 90

శా॥ నీకళ్యాణగుణప్రపూర్ణతను వర్ణింపన్ సమర్థుండఁగా। నోకా
రుణ్యామయస్వరూప! యిటులుద్యోగించుచుందున్ గృపా।
లోకం బొక్కటి నాపయిం బఱపి యేలుంగాక నన్నుంచు
లో।నాకాంక్షం గొని యేమి చేసెదవో కృష్ణా ! 91

మ॥ పరులన్ వంచనచేసి ద్రవ్యమును సంపాదింపఁగా నిచ్చ తే।
దరవిందేక్షణ నిన్నుఁ గొల్చుచు సమర్యాదన్ బ్రవర్తించిన।

త్పురుషస్నేహము సేయుచున్ దినములన్ బుచ్చంగ నెంతున్
దయా । శరధీ!యీవర మిచ్చి ప్రోవఁగదె కృష్ణా ! 92

మ॥ జననం బందిన దాది సౌఖ్యములుఁగష్టంబుల్సమానంబుగా।
ననుభూతంబగుచుండె వీనికొఱకై యాత్మ న్విచారింప, నీ ।
ఘన కారుణ్యమె కోరుదున్ దుదకు సౌఖ్యంబో మహాకష్టమో
యనఘా!నీ వెటులెంతు వట్లగును గృష్ణా ! దీనసంరక్షణా! ॥

శా॥ ఆనందంబుగఁగాలముం గడప లేదాయంబు,సద్ధర్మముల్।
దానాదుల్ప్రొనరించి పాపనిచయధ్వాంసంబొనర్పన్ ధనం।
బైనంజాలినయంత లేదు భవదీయధ్యానమే భాగ్యసా।
ఖ్యానందప్రద మంచు నిన్నెలుతుఁ గృష్ణా ! 94

మ॥ చిరకాలంబుగ నీపదాబ్జయుగళిన్ సేవించుచున్ నామసం।
స్మరణంబున్ విడనాడకుండ మది నాశల్ సర్వమున్ నీపయి
న్ । బరువెత్తగ దఱివేచియుంటిని దయాభానంబునంజూడు
మా । శరణార్థిగ మురళీరవాభిరత! కృష్ణా ! 95

మ॥ మనుజుల్ కృత్రిమసఖ్యము న్నెఱపుచుగ మాధుర్యధుర్యం
బులై ।యనురాగంబును జిమ్మ మాటలమనం బాకృష్టముం
జేసి నా।ధనమున్ గౌరవమున్ హరింపఁగఁ బ్రయత్నంబు ల్గ
దుగ జేసిరే। మనుదుగ నీదయచేతఁ దేలితిని కృష్ణా! 96

మ॥ ఉదయం బాదిగ జీవయాత్రికయి యుద్యోగింతు మత్కా
ర్యముల్ । పొదలం జేయుము తండ్రి!నిత్యఫలముంబొందంగ
సద్వృత్తిసం । పద చేస్వేచ్ఛఁజరింపఁ జేయుముశుభప్రాప్తిగ
మనం జేయుమో । సదయా! నిత్యజయాస్పదా! వరద! కృ॥

మ॥ వరదా! సద్గుణపూర్ణ! సర్వసుకృతప్రారంభ! సర్వేశ్వరా!।
మురళీగానవినోద! లోకవినుతా! భూతప్రపంచావనా!।
కరుణాసాగర! నిత్యసత్యచరితా! కైవల్యలక్ష్మీప్రదా!।
శరణార్థిన్ గరుణింపుమా కొలుతుఁ గృష్ణా! 98

మ॥ పరిపాలింతువు లోకజాలములు పాపధ్వాంతముల్మాపి, నీ।
యురుతేజంబున, సత్యసంకలనఁ బుణ్యోదారకార్యంబులు।
ర్వరవర్తిల్లఁగఁ జేయుచుందుదువు దేవా! నీవు సద్ధర్మసం।
స్ఫురణంబున్ దయచేయ దక్షుఁడవు కృష్ణా! 99

శా॥ మేరన్ గానఁగ నేర మాసలకు స్వామీ! యెన్నిటిన్ గోరి
నన్। దీరన్ నేరవు లోనికోరికల సంతృప్తిన్, సమస్తంబు
నిన్। గోరంజాలితి నిందునేమి యిడెదో గోరంత కొండంత
సం। సారంబుం దరియింపఁగావలయుఁ గృష్ణా! 100

మ॥ వర మోచెర్ల కులాంకురంబను భవత్పాదాంబు జాతద్వ
యీ। స్మరణాసక్తుఁడ రామచంద్రసుతుఁడన్ సాధువ్రజధ్యే
యమై। పరఁగన్ దీని రచించినాఁడఁ గరుణన్ బాలింపుమో
తండ్రి! యా। సరసీజాప్తసుధాకరంబుగను గృష్ణా! 101

సంపూర్ణము.

ఏతత్కవికృత గ్రంథములు.

1. చంద్రహాస నాటకము.

ఇది యేడంకముల నీతిప్రధాన నాటకము. ఇందు దురాశావంతులకుఁ గలుగు నష్టములు విపులముగాఁ దెలుపఁబడినవి. పాటలుగాఁ బాడుకోఁదగిన చక్కని వృత్తములు ఛందోబద్ధమైన వెందుగలవు. దళసరి కాకితములు చక్కని యచ్చుగలవి. వెల రు 0—12—0.

2. పరమానంద చరిత్రము.

ఇది "డాన్ క్విక్సాట్" అను ఇంగ్లీషు కథ నాధారముచేసికొని వ్రాయఁబడినది. చక్కని నవ్వుపుట్టించు కథ. స్త్రీలకును, బాలురకుఁగూడ సులభముగాఁ దెలియును. ఎంత దుఃఖావస్థలోనున్నను దీనివలనఁ బరమానందము కలుగును. వెల రు 0—4—0.

3. చంద్రవదన.

ఇదియొక నీతిప్రధానమైన నవల. ఆంగ్లేయ మహాకవియగు "షేక్స్పియరు" రచించిన "సింబలైన్" అను నాటకకథ ననుసరించి రచింపఁబడెను. ఇందు మద్యపానమువలని నష్టములును జారత్వ చోరత్వములవలనఁ గలుగు మహావిపత్తులును పాతివ్రత్య విశేషమును జక్కఁగా సులభమగు శైలిని దెలుపఁబడియున్నవి. వెల రు 0—8—0.

4. సోహ్రబు.

ఇది యాంగ్లేయభాషలో "మేథ్యు ఆర్నాల్డు" అను మహాకవి వ్రాసిన పద్యకావ్యమున కాంధ్రీకరణము. సులభశైలి. ఇందు తండ్రి కన్నకుమారుని యుద్ధమునందుఁ దెలియక చంపుకొనిన కథా సందర్భము చదువరులకుఁ గన్నీరొలుకఁజేయును. అతివిచారకరమును కరుణరసప్రధానమునైన దీని నెల్లవారును బఠించి కథా చమత్కృతి తెలిసికొనఁదగినది. వెల రు 0—8—0.

5. వీరసంయుక్త (నాటకము).

ఇది యన్యాయాపరుఁడైన తండ్రియగు జయచంద్రుని యభిప్రాయమునకు విరుద్ధముగా పృథ్వీరాజును బెండ్లియాడి స్థానేశ్వరయుద్ధమున వీరవిహారము సలిపి వీరస్వర్గమును జూఱగొన్న భారతీయనారీమణియగు సంయుక్తాదేవి చరిత్రము. ఈ యమ్మయేమన భారతభూమిని కత్తిధరించి దేశము కొఱకు—భారతీయగౌరవము కొఱకు—పోరాడి మహమ్మదీయ సేనాసమూహమును ఒటాపంచలు కావించిన కడపటి వీరసాధ్వీమణి. ఇందుఁ బృథ్వీరాజు శౌర్యాతిరేకము—సంయుక్త పతిభక్తి—జయచంద్రుని యోగ్యతలేనితనము—మూర్ఖత—ఈశ్వరభట్టు దుర్మార్గపుఁగుట్రలు—దేవశర్మ పరాక్రమాదులును విశదీకరింపఁబడినవి. దేశభక్తి—రాజభక్తి—పితృభక్తి—పతిభక్తి మున్నగు వానికాటపట్టయి సులభశైలిని ప్రదర్శనయోగ్యముగా రచింపఁబడినది. చక్కని గ్లేజు కాకితములు. వెల రు 1—0—0.

6. మనోభిరామము.

ఇదియొక చిన్న ప్రబంధము. ప్రకాశరాయఁడను బ్రాహ్మణబాలుఁడు కనకరత్నమను వేశ్యనుగూడి తన భాగ్యమంతయుఁ గోలుపోయి తుదకుఁ బశ్చాత్తప్తుఁడై మేలుకనిన కథ. సులభశైలిగల పద్యములు. చక్కనియచ్చు. శ్రవణానందముగా నుండును. వెల రు 0—6—0.

7. దీనసంరక్షణ శతకము.

శ్రీకృష్ణుని గీర్తించుచువ్రాసిన భక్తిరసమైన నూఱుపద్యములు భగవద్భక్తులకు హస్తభూషణము. వెల రు 0—4—0.

8. పూలగంప.

ఇదియొక యాంగ్లేయ గ్రంథమునకుఁ దెనుఁగు. ఇందు పుష్పములవలన నేర్చుకొనవలసిన నీతులు పెక్కుగలవు. సత్యవ్రతము కలిగిన సుశీల యొక బంగారుటుంగరము దొంగిలించినదని నిందమోపఁబడి దేశమునుండి వెడలఁగొట్టబడి పెక్కు చిక్కులు పొంది తుదకు సత్యస్థాపనము చేసికొని నిత్య

సత్యావ్రతము కలదని ప్రసిద్ధికెక్కిన గాథ యత్యపూర్వము మనోహరముగా నుండును—స్త్రీలకు ముఖ్యముగాఁ జదువఁదగును. (అచ్చులోనున్నది).

వెల రు 0—12—0.

9. మల్లిక.

కట్నమీయలేని తండ్రి కష్టములఁజూచి జ్ఞానవతియగు మల్లిక యగ్నికుండములోఁబడిఁ మృతిఁజెందిన కథ సులభముగాఁ నెల్లరకును దెలియు శైలిలో గీతమాలికగా వ్రాయఁబడినది. వెల రు 0-2-0.

10. ప్రభావతీ ప్రద్యుమ్నము.

పింగళి సూర్యనార్యుని ప్రబంధమునకు వచనము. చక్కని శైలి. ప్రబంధములోని కథా చమత్కారము చదివి గ్రహించుకోలేని వారికిది మిక్కిలి యుపకరించును. వెల రు 0-4-0.

11. మదాలసా చరిత్ర.

ఇది కువలయాశ్వ మదాలసల వివాహము. ఉరగలోకసంచారము—మదాలసామృతి—మదాలసపునర్జీవితయగుట మొదలైన విషయములు మనోహ్లాదకరముగా నుండును. వెల రు 0-4-0.

చిన్న పుస్తకములు.

(1) పిచ్చివాని కథ (2) కాశీవైద్యుఁడు (3) దొంగరాముఁడు (4) పరశురాముఁడు (5) వింతకథలు. ప్రతి 1 కి 0-0-6.

వలయువారు :—

యమ్. హనుమంతరావు అండు సన్సు,

కాకినాడ.

అని వ్రాయవలెను.